# కనకదుర్గ తలపోతలు

కన్నుల నీరు చిమ్ముతుండగా, ఆ బాలిక అవే పదాలు మరల మరల కూనిరాగాన పాడుకొంటున్నది. ఆ పదాలలోని మధుర భావనా విజృంభణ—ఆ పిల్ల హృదయాంతరాలలో—ఏదో మంజులవాణిగా అవతరించినట్లు, ఏదో అమృతవాహినిగా చిలకరించినట్లయినది.

విశ్వనాథవారు అహల్యాదేవిచేత అనిపిస్తున్నారు—ఆ పదాలు. అంతవరకు స్థాణు సదృశంగా నిలిచివున్న ఒక శిలాకృతిలో చైతన్యం జల జల ప్రవహించి, అంతలో ఒక మానవాకృతిగా, ఒక స్త్రీ మూర్తిగా ప్రభవించినది. కనున్నలను చిట్లించుకొనుచున్న ఉషోరాగమువలె అహల్యాదేవి ఆనందోద్వేగంతో, పరితృప్త హృదయంతో రామచంద్రుని ఉద్దేశించి పాడుకున్నది.

"ఇంతి సద్గతి నా యెడ కేల కలిగె
నీ పదధూళి మేల నా యెడ వహించె
నింత ప్రసన్న లోభ మేల నా యెడను గలిగె
నింత యానంద మేల నా యెడ జనించె"

కన్నుల నిండిన అశ్రు బిందువులను కొనగోటితో చిమ్మి ఆ బాలిక లేచి నిలుచున్నది. ఆ పిల్లలో ఒక నవ్యశక్తి ప్రజ్వలితమైనట్లున్నది. ఇంతకూ ఆ బాలిక పేరు చెప్పాను కాదు. ఆ పిల్ల పేరు కనకదుర్గాదేవి.

కనకదుర్గ ఆ యింటికి కొత్త కోడలు. ఆ పిల్ల ఆ వూరికి ఎట్లా కొత్తో, ఆ వూరూ ఆ పిల్లకు అట్లాగే కొత్త. అత్తవారి వూరు పల్లెటూరే కావటంవల్ల కనకదుర్గకు అది పొరుగూరు కావటం అట్లా వుంచి, నిత్య జీవితపు ప్రతి చిన్న రంగంలోనూ అన్నీ సరి కొత్తదనాలే కనిపిస్తున్నవి.

చదువుకునే దినాలలో తెలుగు మాస్టారుగారు తమందరిచేతా వ్యాసాలు వ్రాయించారు 'పల్లెవాసం మంచిదా, పట్నవాసమా' అనే సమస్యమీద. అంతవరకూ తానెప్పుడూ పల్లెముఖం యెరుగకపోయినా—తను చదివిన సారస్వతంలో వర్ణనలనుబట్టి తన ఊహాగానం

## శ్రీమతి వేదవతీదేవి

కలిపి, పల్లెటూళ్ళను రమణీయ విహార ప్రదేశాలుగా సృజించింది తన వ్యాసంలో. పంతులుగారు తన వ్యాసానికి అగ్రస్థానమిచ్చి, క్లాసులో అందరికీ పెద్దగా చదివి వినిపించటం గుర్తున్నది కనకదుర్గకు. ఆ రోజులు తలుచుకుంటే యిప్పటికీ ఆనందంగా వుంటుంది.

అనుభవానికీ, వర్ణనలకూ తారతమ్యం వుండొచ్చని అనుకున్నది కనకదుర్గ. శోభా నిలయమైన ప్రకృతీ, సంపద్విలసితమైన సౌందర్యమూ—యీ పల్లెటూళ్ళో వున్నా, ఒక విధంగా తా నూహించిన ఉన్నత స్థాయికి అందుకోలేదంటుంది కనకదుర్గ. తా నూహించిన ప్రకృతి రామణీయకంలో లోపం లేనప్పుడు యిక కారణం—అక్కడి మనుష్యులా? ఆ మాట కొస్తే మానవులలో లోపరహితమైన సంపూర్ణత్వం యెక్కడ వుంది? ఎవరో అపూర్వ సంపన్నులైన మహా పురుషుల్లో తప్ప!

* * *

సాయంసంధ్య ప్రారంభమవుతూ వస్తున్నది కనకదుర్గ మేడకు. కిటికీ తలుపులు తెరిచి అక్కడే ఆలోచనాధీన మనస్కయై ఆ బాలిక నిలు



నర్తకి వైజయంతిమాల



సాయం సంధ్య ప్రాకుతూ వస్తున్నది

ముంచిపోయింది. అన్యమనస్కయైన ఆ పిల్ల చెవులకు శ్రుతి కూర్చిన రాగంవలె ఓ గీతం వినిపిస్తున్నది.

"గోరంత దీపమ్ము కొండలకు వెలుగు
గోపాలకృష్ణమ్ము గోవులకు వెలుగు"

ఇంటి వెనక ఎలిమెంటరీ స్కూలు వుంది. అందులో క్రిస్టియన్ పంతులమ్మ యీ పదాలు రాగంతో పాడుతూ, తన రెండవ తరగతి పిల్లలచేత పాడిస్తున్నది.

వింటున్న కనకదుర్గ ముఖం రాగరంజిత మైనది. అసలే మంజులంగా వున్న ఆ పదాలు ఆ క్రిస్టియన్ యువతి స్వరంలో మరింత విజృంభితంగా మరింత ప్రవిమలంగా వినిపిస్తున్నవి.

అంతలో ఆ పిల్ల మనస్సు తిరిగి తను చదువుకున్న దినాలవైపు పరుగుతీసింది. తను చదువుకున్నదీ క్రిస్టియన్ మిషనరీ బళ్ళోనే.

క్లాసులో అందరూ క్రిస్టియన్ పిల్లలే. తనూ మరొక యిద్దరూ తప్ప, వారి ప్రార్థన సమావేశాలకు తామూ హాజరై బైబిల్ గ్రంథం పఠిస్తూ వుండేవాళ్ళు. కనకదుర్గకు రామప్రభువూ, కృష్ణభగవానుడూ ఎట్లాగో జీసస్ క్రైస్తూ అలాగే. ఆ సమభావం ఆ పిల్లకు చిన్నప్పటినుంచీ నాటుకున్నది.

ఏదో ఆవేశం హృదయమంతా నిండుకోనగా, కనకదుర్గ ఒక్క అంగలో అలమర తెరిచి తాను పుట్టింటినుంచి తెచ్చుకున్న బైబిల్ తీసి చదవసాగింది ఆ అస్తమిస్తున్న భానుదీప్తిలో. ఆ గ్రంథం ఒక క్రిస్టియన్ సహాధ్యాయిని తనకు కానుకగా యిచ్చింది. ఆ బాలికకూ, తనకూ యిప్పటికీ గాఢ స్నేహం.

మధ్యాహ్నం భోజనాలయి తీరికగా వరండాలో కూర్చుని వుండగా పన్నెండేళ్ళ ఆడబిడ్డ గాలిదుమారంవలె పరిగెత్తుకుంటూ వచ్చి "అమ్మాయ్! కృష్ణవేణి అత్తయ్యగారింటికి గురువుగారు వచ్చారటే! ప్రార్థన" అన్నది.

పరికిణీలు యింకా వదలని ఆ పిల్ల ఆ యింట్లో నిజంగా గాలిదుమారమే. ఇంట్లో వున్నట్లే వుంటుంది. వూరిలో ఏమూల చీమ చిటుక్కుమన్నా ఆ పిల్లకు ముందు తెలియకుండా వుండదు. భర్త కుటుంబంలో ఆడపిల్ల ఒక్కతే అవటంవల్ల నేమో ఆ అమ్మాయి స్వేచ్ఛకు ఆటంకమే వుండదు. వాళ్ళ అన్నగారు ఆ పిల్లను పిలవటమే 'ఏంయ్! న్యూస్ ఏజంట్' అని.

అత్తగారు కాస్త సరదా మనిషి. కాస్త ఆధ్యాత్మ చింతనాపరురాలు కూడా నేమో! గురువుగారి దర్శనార్థమై వెంటనే బయలుదేరదామంది.

దారిలో గురువుగారిని గురించి కనకదుర్గ గ్రహించిన విషయాలివి. గురువుగారికి యీ వూరు పరిచయమై ఒక ఏడాదయింది. ఈ సంవత్సరంలోనే ఒక పాతిక ముప్పైమంది— శిష్యులు. శిష్యురాండ్రు అంటే మంచిదేమో— ఏర్పడిపోయారు. వచ్చినప్పుడల్లా వారి బస యీ శిష్యుల యిళ్ళల్లోనే వంతులుగా వుంటుంటారు. మగవారు ఆటంకి పెట్టే యిళ్ళకు వారు వెళ్ళరు. పదేసి రోజులపాటు వుండి మంచీ చెడూ చెప్తుంటారు.

కాని గురువుగారు భాగవత రామాయణాదులు చదివి చెప్పారట. ఆ స్థాయికన్నా ఉత్తమ స్థాయిలోకి వచ్చి తమ శిష్యులకు బ్రహ్మజ్ఞానము బోధిస్తున్నారట. కనకదుర్గకు బ్రహ్మజ్ఞాన మేమిటో అర్థమవకపోయినా అత్తగారి మాటలకు తల వూపింది.

గురువుగారి భాషలో యేదో గోదావ ఘోష వినిపించింది కనకదుర్గకు. వారి బోధ కూడా యెంతో సేపటివరకు ఆమె అర్థం చేసుకోలేక పోయింది. తను చదివిన హిందూమత సారస్వమంతా వీరి బోధను అర్థం చేసుకోవటానికి పనికి రాలేదు.

వారేదో భక్తియోగం దాటిపోయి జ్ఞానయోగంలో పడినట్లున్నారు. వారు పలుకుతున్న, గూఢమైన వేదాంతపదాలకు అర్థం తనకు తెలియలేదు సరికదా, అక్కడున్న శిష్యకోటిలో ఏ ఒక్కరికీ అర్థమైందన్న నమ్మకం కూడా తోచలేదు, కనకదుర్గకు. కాని వారంతా ఏదో అర్థం తెలియని సంగీతం వింటున్నట్లుగా తలలు వూపుతూ, కన్నులరమూతలుగా కూర్చుని వున్నారు.

తమతో నడుస్తూ, గురువుగారి మహాత్మ్యాన్ని గురించి, వారి విమల వాక్చాతుర్యాన్ని గురించి— చేతులు తిప్పుతూ కొనియాడుతున్న ఒక ప్రౌఢ నుద్దేశించి— ఇంతసేపూ గురువుగారి ఉపన్యాసం దేనిగురించని అడిగింది కనకదుర్గ, ఆపుకోలేని కుతూహలంతో.

అందుకు ఆ శిష్యాగ్రణి చెప్పిన సమాధానం యిది: "వారు దేనిని గురించి మాట్లాడుతున్నారో తమకేమి తెలుస్తుంది? వారు వేదాంగ పారంగతులు. తామేమో వట్టి మూఢాగ్రేసరులు. పైగా అక్షరం ముక్కయినా రాదాయెను. ఆ బ్రహ్మాండ బ్రహ్మపదాలకు అర్థం తెలియటం అట్లావుంచి, ఆ పదాలను నోరు సరిగా తిరగటం కూడా యీ జన్మలో సాధ్యం కాదు. గురువుగారివంటి పుణ్యమూర్తులను దర్శించటమే ఒక మహాభాగ్యం. వారి నోటివెంట ప్రవహిస్తున్న

(మిగత 80 వ పేజీలో)


మార్తాండ లేపము

తీటకురుపులు, మూగతీట, తామర, చిరుగుడు, సోబె, మంగు మొదలగు చర్మవ్యాధులను ఆశ్చర్యముగ కుదుర్చుటయేగాక, తలలోని యీపిని, చుండును, పేలను నాశనము చేయును.

వెల రు. 1 2 0

కేసరి కుటీరం లిమిటెడ్, మద్రాసు 14.

ఏజంట్లు:
సీతారాం జనరల్ స్టోర్సు
బెజవాడ – సికందరాబాదు

## కనకదుర్గ తలపోతలు

★

(23 వ పేజీ తరువాయి)

వేదాంతసారం చెవిని వేసుకుంటూ, ఆ మహాత్ముని శుశ్రూష చేసుకుంటూ వుంటేనే పంచ మహాపాతకాలూ హరించి యిట్టే పోతవి.”

గురువుగారి ప్రసంగంలోన్ని అమోఘమయిన యీ ప్రౌఢ గంభీర వచనాలతో కనకదుర్గకు తల గిర్రున తిరిగినట్లైనది. భగవంతుని యందు అతులిత విశ్వాసం కల కనకదుర్గకు—భగవంతుని పేరిట జరుగుతున్న యీ వింత ధోరణి మరీ విచిత్రమైపోయింది.

ఎలా అవుతోంది భారతదేశం! తపోధనం వెల్లివిరిసిన భ్రాంతదేశం!

మాగన్నుగా నిద్రపోయిన కనకదుర్గకు తెల్లవారుజామున యేవో మేల్కొలుపు గీతాలు వినపడి మెలకువ వచ్చింది. పదిమంది ఆడవారు కలిసి మేల్కొలుపులు పాడుతూ రాగాలాపన చేస్తున్నారు.

కళ్ళు తెరిచి ఆలోచిస్తూ లేచి కూర్చుంది కనకదుర్గ. ఇంతలో ఆడబిడ్డ సుడిగాలివలె పరుగెత్తి వచ్చి వదినగారిని కౌగలించుకున్నది. ఆ బాలికకు వదినగారన్న తగని ప్రాణం.

ఆ పిల్ల ఆ పాటలకు అర్థం చెప్పినది. అవి గురువుగారిని నిద్రలేపు మేల్కొలుపులట. ఆయన అక్కడ వున్నంత కాలం ప్రతిదినం ప్రభాత సమయాన యీ తంతు జరగవలసినదేనట.

కనకదుర్గ ముఖంలో ముందు విస్మయం, అంతలో ఆగ్రహం, అంతలో ఆవేశం తరంగాలవలె తరుముకొని వచ్చినవి. ప్రక్కలో ఒదిగిన పన్నెండేళ్ళ ఆడబిడ్డను చూచి చిరునవ్వు నవ్వి తనను తానే సమాళించుకుని లేచి నుంచుంది, కాలకృత్యాలు తీర్చుకుందుకు. నిగ్రహం ఆ పిల్లకు పుట్టుకతో అలవడిన విద్య.

అత్తవారింటినుండి కొన్నాళ్ళపాటు పుట్టింటికి తిరిగి వచ్చిన కనకదుర్గ యీ ‘విచిత్ర విషయాలను’ కళ్ళు పెద్దవిచేసుకుని మరీ చెపసాగింది. ఈ ఘట్టాలన్నీ వింటున్న నాకు తగని నవ్వు వచ్చింది కానీ, కనకదుర్గ యేదో లోతు తెలియని గాంభీర్యముద్రలో స్తబ్దయి కూర్చుని వుంది. ఆ బాలిక వివేకానందుని శిష్యురాలు.

కనకదుర్గ ఆవేదన నాకూ కొంత పంచి యిచ్చిందేమో—హృదయం యేదో అశాంతితో నిండగా—యింటికి వెళ్లామని లేచాను, కనకదుర్గను తపస్సమాధిలో అలాగే వదలి. ★

## మిరియపు రాణీ

(66 వ పేజీ తరువాయి)

రాజు బాతులజంటవైపు చూసే సరికి రెండూ ఒకదాని నొకటి ఒరిసి కూర్చున్నాయి. రాజు వెంటనే తన బాణంతీసి రెంటినీ కూల్చాడు. మరు క్షణంలోనే మిరియపురాణి ఎప్పటి అందాల రాణిగా నవ్వుతూ ప్రత్యక్ష మయ్యింది.

రాజు మిరియపురాణిని తన తప్పు క్షమించి రాజభవనానికి రమ్మని ఎంతో బతిమాలాడు. మిరియపు రాణిమీద నేరాలు చెప్పి చంపించిన దుర్మార్గుల నందరినీ శిక్షిస్తానని చెప్పాడు. కాని మిరియపురాణి అంగీకరించలేదు.

సరిగ్గా ఆనాటితో రాక్షసునికి పన్నెండు ఏళ్ళ నిద్ర పూర్తయ్యింది. మిరియపురాణిని వెతుక్కుంటూ వచ్చి చూచి “చిట్టితల్లీ! నిన్ను విడిచి ఒక్క క్షణం కూడా వుండలేనమ్మా. మీ యిద్దరూ నాతో వచ్చెయ్యండి” అన్నాడు.

రాజు, మిరియపురాణి సంతోషంతో రాక్షసునితో వెళ్ళారు. రాక్షసుడు తన తోటలో మిరియపు రాణికి ఒక చక్కటి భవనం కట్టించాడు. అందులో రాజూ, మిరియపు రాణీ సుఖంగా కాలం గడుపుతూ వుంటే రాక్షసుడు వాళ్ళకే ఆపదా రాకుండా కాపాడుతూ కలకాలం జీవించాడు. ★

**Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press, Old Madras Club Compound "Clubhouse," Mount Road, Madras.**

## నాంచారమ్మ కథ

(18 వ పేజీ తరువాయి)

మీనాక్షి బి. ఏ., పాసయింది. మనిషి అందమైనది. చదువుకున్న పిల్లమో అంటూ పెట్టినా అదీ ఖాత్రీగా చేతకాదు. ప్రొద్దున్న ఆలస్యంగా లేవడం, మొగవాళ్ళతోపాటు హిందూ పేపరు చదువుతూ కూర్చోవడం, బాగా పొద్దు ఎక్కిన తర్వాత స్నానం చెయ్యడం, బావగారితో మామగారితో సహపంక్తిని కూర్చుని భోంచెయ్యడం, రాజకీయాలూ అవీ మొగాళ్ళతో చర్చించడం. నాంచారమ్మకు అరికాలిమంట ఎక్కించేవి. చదువుకున్న కోడలి నడత చూసి ఆ తర్వాత విచారించడం ప్రారంభించింది. మీనాక్షి వాళ్ళవాళ్ళు ఓ ఉద్యోగం మాటాడారు మీనాక్షికి. రెండువందలమైన జీతం మీద మొగుణ్ణి ఎలా ఒప్పించిందో ఎవ్వరికీ తెలియదు. మొత్తానికి ఉద్యోగానికి హైద్రాబాదు వెళ్ళిపోయింది. ఉన్న ఉద్యోగం వదిలేసి మొగుణ్ణి కూడా అక్కడికే రమ్మన్నదట. కోడలు ఉద్యోగం చెయ్యడం నాంచారమ్మకు సుతరామూ ఇష్టంలేదు.

మీనాక్షి పెళ్ళికిముందే ఓ షరతు పెట్టిందట—తను ఉద్యోగం చేస్తానని ఉద్యోగం చెయ్యడానికే తను చదువుకున్నానని. నాంచారమ్మ చిందులు తొక్కింది, అరిచింది, కొడుకును చీవాట్లు పెట్టింది. మొగునితో మొర పెట్టుకుంది. ఎవ్వరూ నాంచారమ్మ మాటలు వినిపించుకోనేలేదు. మండిపడింది—మీనాక్షి ఒకరోజున సామాన్లు సర్దడం చూసి.

“అయితే వెళ్తున్నావా?” అని అడిగిందట నాంచారమ్మ.

“మీతో ముందే చెప్పానుగా అత్తయ్యా? మీరూ రండి” అన్నదట మీనాక్షి. నాంచారమ్మ కోపంతో మండిపడిపోతూ మీనాక్షిని నానా మాటలు అన్నదట—“వెళ్ళడానికి వీల్లేదు” అన్నదట ఆఖరికి అధికారంగా. “ఎందుకు వీల్లేదు. ఆయన ఒప్పుకుంటే మధ్యన మీ కెందుకూ?” అంటూ నిర్లక్ష్యంగా బండి ఎక్కిందట మీనాక్షి.

ఆ రోజునుంచీ నాంచారమ్మ ఇలాగ మారిపోయిందని రమ నవ్వుతూ ముగించింది.

మీనాక్షివల్ల నాంచారమ్మలో ఇంత మార్పు వస్తుందా! ఏమో! మరి కారణం ఇంతకన్నా కనపడదు. ★